# భారత రాజ్యాంగం-సవరణలు

భారత రాజ్యాగం రూపుదిద్దుకున్న తర్వాత అనేక సవరణలకు లోనైంది. 1951లో మొదటి రాజ్యాంగ సవరణ జరిగింది. వాక్‌స్వాతంత్ర్యం, ఏ వృత్తినైనా చేపట్టే స్వేచ్ఛ వంటి అంశాలను జత చేస్తూ మొదటి సవరణ చేశారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు, లోక్‌పాల్ ఏర్పాటు, ఒరిస్సా రాష్ట్రం పేరు మార్పు వంటి తాజా ప్రతిపాదనలతో దాదాపు 115 సవరణలు జరిగాయి. మొత్తం సవరణలు, ఏయే అంశాలను జత చేశారు వంటి పూర్తి విషయాలు తెలుసుకుందాం..

**1వ సవరణ చట్టం(1951):** రాజ్యాంగంలోని 19 వ ఆర్టికల్‌లో పేర్కొన్న వాక్ స్వాతంత్ర్యం, ఏవృత్తినైనా వ్యాపారాన్ని అయినా ఎంచుకొని చేయడానికి కల్పించిన హక్కులకు కొన్ని పరిమితులు విధించే అనేక కొత్త భూమికలను ఈ సవరణా చట్టం ద్వారా ప్రభుత్వానికి కల్పించారు. ప్రాథమిక హక్కులకు సబంధించి 31ఎ, 31బి పేర్లతో రెండు నూతన ఆర్టికల్స్‌ను కూడా ఇందులో చేర్చారు. భూసంస్కరణల చట్టానికి కోర్టుల్లో ఎదురయ్యే సవాళ్ల నుంచి రక్షణ కల్పించడానికి ఈ కొత్త సవరణ చట్టం ఉపయోగపడుతుంది.

**2వ సవరణ చట్టం (1952):** లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రాల ప్రాతినిధ్యానికి గల పరిమితులను పునఃసర్దుబాటు చేశారు. ఆర్టికల్ 81ని సవరించారు.

**3వ సవరణ చట్టం(1954):** 369 ఆర్టికల్ కింద ఏడవ షెడ్యూల్‌లో గల కేంద్ర రాష్ట్రాల ఉమ్మడి అధికారాల జాబితాలో 33వ అనుబంధంగా ఎంట్రీని చేర్చే సవరణ.

**4వ సవరణ చట్టం(1955):** రాష్ట్ర ప్రభుత్వాలు అరసరమైనప్పుడు లేదా వాటి కార్యక్రమాలకు అడ్డు తగిలి నష్టం జరుగుతుందని భావించినపుడు ప్రైవేట్ ఆస్తులు, భూములు సేకరించేందుకు విస్తృత అధికారాలు కల్పించే విధంగా ఆర్టికల్ 31(2)ను సవరించారు. 31ఎ ఆర్టికల్‌ను ప్రభుత్వాలకు విస్తృత అధికారాలు కల్పించడానికి వీలుగా సవరించారు. ఆ సవరణ లక్ష్యాలను వివిధ కేటగిరీలుగా విభజించవచ్చు. పేదలకు సంక్షేమ చర్యలు చేపట్టడానికి వీలుగా జమిందారీ వ్యవస్థను రద్దు చేయడానికి, పట్టణ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను రూపొందించడానికి, భూమిలో నిక్షిప్తమైన ఖనిజాలు, చమురు నిక్షేపాలపై ప్రభుత్వానికి పూర్తిగా అదుపును కలిగించేందుకు ఈ సవరణ దోహదపడుతుంది. దీనికి సంబంధించి తొమ్మిదో షెడ్యూల్లో ఆరు చట్టాలను కూడా చేర్చారు. కొన్ని అంశాలపై రాజ్యానికి గల గుత్తాధికారం కాపాడటానికి వీలుగా ఆర్టికల్ 305ను సవరించారు.

**5వ సవరణ చట్టం(1955):** ఈ సవరణ ఆర్టికల్ 3కు సంబంధించింది. రాష్ట్రాల మధ్య సరిహద్దులు, ప్రాంతాలకు సంబంధించి కేంద్రం చేసిన ప్రతిపాదనలపై సంబంధిత రాష్ట్రాల చట్టసభలు తమ అభిప్రాయాలను తెలియజేయడానికి ఒక గడువు నిర్దేశించడానికిగాను రాష్ట్రపతికి అధికారాలు కల్పిస్తూ ఈ సరవణ చేశారు.

**6వ సవరణ చట్టం(1956):** అంతరాష్ట్ర వాణిజ్యానికి సంబంధించిన ఆర్టికల్స్ 269, 286 లను 1956లో సవరించారు. వివిధ రాష్ట్రాల మధ్య వస్తువులపై విధించే పన్నులు కొనుగోళ్ళు, అమ్మకాలపై స్పష్టత కోసం ఈ సవరణ తీసుకువచ్చారు. ఇందుకు సంబంధించి రాజ్యాంగంలోని ఏడో షెడ్యూల్‌లో ఉన్న యూనియన్ అధికారాల జాబితాలో 92ఎ సెక్షన్‌ను కొత్తగా చేర్చారు.

**7వ సవరణ చట్టం(1956):** రాష్ట్రాల పునర్విభజన కమిషన్ అవసరమైన సిఫార్సులు చేయడానికి, తదానుగుణంగా అవసరమైన మార్పులు సూచించడానికి స్పష్టమైన అధికారాలను కల్పించడానికి ఈ సవరణ తెచ్చారు.

**8. సవరణ చట్టం (1960):** ఎస్‌సి, ఎస్‌టిలు ఆంగ్లోండియన్స్‌కు కేంద్ర, రాష్ట్ర శాసనసభల్లో అమలు చేస్తున్న రిజర్వేషన్లను మరో పదేళ్లపాటు కొనసాగించడానికి వీలుగా ఈ సవరణ తీసుకువచ్చారు. ఆంగ్లో ఇండియన్స్‌ను లోక్‌సభలో రాష్ట్రపతి, శాసనసభలో గవర్నర్ నామినేట్ చేస్తారు.

**9వ సవరణ చట్టం (1969):** అసోం, పంజాబ్, పశ్చిమబెంగాల్, త్రిపుర రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాలను పాకిస్థాన్‌కు బదిలి చేయడానికి వీలుగా రాజ్యాంగంలోని తొలి షెడ్యూల్‌ను 1969లో సవరించారు.

**10వ సవరణ చట్టం(1961):** దాద్రా, నాగర్ హవేలీ ప్రాంతాలను కేంద్రపాలిత ప్రాంతాలుగా ప్రకటించడానికి, వాటి పాలన వ్యవహారాలపై అధికారాలను రాష్ట్రపతికి అప్పగించడానికి వీలుగా 1961లో ఆర్టికల్ 240 ని తొలి షెడ్యూల్‌ను సవరించారు.

**11వ సవరణ చట్టం(1961)** ఈ సవరణ ద్వారా ఆర్టికల్ 66, 71లను సవరించారు. దీని ప్రకారం రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిలను ఎన్నుకొనే ఎలక్టోరల్ కాలేజ్‌లో ఖాళీలున్నాయనే కారణంతో వారి ఎన్నికను సవాల్ చేయడానికి వీలు లేకుండా ఈ సరవణను చేశారు.

**12వ సవరణ చట్టం(1962)** గోవా, డయ్యు, డామన్ ప్రాంతాలను కేంద్రపాలిత ప్రాంతాలుగా మార్చడానికి వీలుగా 240వ ఆర్టికల్‌ను దీని ద్వారా సవరించారు.

**13వ సవరణ చట్టం(1962)** నాగాలాండ్ రాష్ట్రానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి, నాగా పీపుల్స్ కన్వెన్షన్‌కు కుదిరిన ఒప్పందం ప్రకారం రాజ్యాంగంలో కొత్తగా 371ఎ అనే ఆర్టికల్‌ను ఈ సవరణ ద్వారా చేర్చారు. 14వ రాజ్యాంగ సవరణ పుదుచ్చేరిని కేంద్రపాలిత ప్రాంతంగా నిర్ధారిస్తూ దాన్ని తొలి షెడ్యూల్‌లో చేర్చడానికి 14వ సవరణ చట్టం తీసుకువచ్చారు. పార్లమెంటరీ చట్టం ద్వారా హిమచల్‌ప్రదేశ్, మణిపూర్, త్రిపుర, గోవా, డయ్యు, డామన్, పుదుచ్చేరీలకు చట్ట సభలను ఏర్పాటు చేశారు.

**15వ రాజ్యాంగ సవరణ(1963):**హైకోర్టు న్యాయమూర్తుల రిటైర్‌మెంట్ వయోపరిమితిని 60 సంవత్సరాల నుంచి 62 సంవత్సరాలకు పెంచుతూ ఈ సవరణ చేశారు. హైకోర్టు న్యాయమూర్తులకు ఓ కంపెన్సేటరీ అలవెన్స్ ఇవ్వడానికి ఈ సవరణలో వీలు కల్పించారు.

**16వ రాజ్యాంగ సవరణ:** స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్యంపై మరింత నియంత్రణ విధించేందుకు వీలుగా ఆర్టికల్ 19ని సవరించారు.

**17వ సవరణ చట్టం (1964):** వ్యక్తిగత వ్యవసాయభూమికి మార్కెట్ రేటు చెల్లించకుండా ప్రభుత్వం తీసుకోవడాన్ని నిరోధిస్తూ ఆర్టికల్ 31ఎను ఈ చట్టం ద్వారా సవరించారు. అదే విధంగా ఎస్టేట్ అనే పదానికి విస్తృత అర్థం కల్పిస్తూ దీనిలో కొన్ని క్లాజులను చేర్చారు. తొమ్మిదో షెడ్యూల్లో మరో 44 చట్టాలను చేరుస్తూ సవరణలు చేశారు.

**18వ సరవణ చట్టం(1966):** రాష్ట్రాలను విడదీయడానికి లేదా రెండు రాష్ట్రాలను కలపడానికి లేదా కేంద్రపాలిత ప్రాంతాన్ని రాష్ట్రంగాను, రాష్ట్రాన్ని కేంద్రపాలిత ప్రాంతంగాను మార్చడానికి వీలుగా ఆర్టికల్ 3ను సవరించారు. అప్పట్లో పంజాబ్, హర్యానా రాష్ట్రాల ఏర్పాటుకై ఈ సవరణ చేశారు.

**19వ సవరణ చట్టం(1966):** ఎలక్షన్ ట్రిబ్యునల్స్ రద్దు చేయడానికి ఎన్నికల పిటిషన్లు హైకోర్టులే విచారించడానికి వీలుగా ఆర్టికల్ 324ను సవరించారు.

**20వ సవరణ చట్టం(1966):** జిల్లా న్యాయమూర్తుల నియామకానికి చట్టబద్ధత కల్పించడానికి, వారిని నియమించే అధికారాన్ని రాష్ట్ర గవర్నర్కు ఇవ్వడానికి వీలుగా రాజ్యాంగంలో కొత్తగా 233వ ఆర్టికల్ను చేర్చారు.

**21వ సవరణ చట్టం(1967):** ఈ సవరణ చట్టం ద్వారా సింధీ భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చారు.

**22వ సవరణ చట్టం(1969):** అసోంలో భాగంగా స్వతంత్ర రాష్ట్రంగా మేఘాలయను ఏర్పాటు చేయడానికి గాను 22వ సవరణ చేశారు.

**23వ సవరణ చట్టం(1969):** పార్లమెంటులోనూ, రాష్ట్రాల శాసనసభల్లోనూ షెడ్యూల్డ్ కులాలు, తెగలకు, ఆంగ్లో ఇండియన్స్కు అమలవుతున్న రిజర్వేషన్లను మరో పదేళ్లపాటు కొనసాగించడానికి వీలుగా ఆర్టికల్ 334ను సవరించారు.

**24వ సవరణ చట్టం(1971):** ప్రాథమిక హక్కులతో సహా రాజ్యాంగాన్ని సవరించడానికి ప్రార్లమెంటుకు ఉండే అధికారాలపై ఉన్న అన్ని రకాల సందేహాలను తొలగించడానికి ఆర్టికల్ 13, 368ను సవరించారు. ఈ సవరణ తర్వాత పార్లమెంటు ఏదైనా రాజ్యాంగ సవర ణ చట్టాన్ని ఆమోదించిన తర్వాత దానిపై రాష్ట్రపతి తప్పకుండా ఆమోదముద్ర వేయవలసి ఉంటుంది.

**25వ సవరణ చట్టం(1971):** బ్యాంకుల జాతీయకరణపై వచ్చిన ఓ కేసులో వివాదాన్ని పరిష్కరించడానికి 31వ ఆర్టికల్ను సవరించారు. బ్యాంకుల జాతీయకరణ చట్టంలో కాంపెన్సేషన్ అనే పదానికి బదులుగా 'ఎమౌంట్' అనే పదాన్ని చేర్చారు.

**26వ సవరణ చట్టం(1971):** భారతదేశంలో పూర్వం ఉన్న సంస్థానాలను పరిపాలించిన మాజీ సంస్థానాధీశులకు ఉన్న ప్రత్యేక హక్కులను రద్దు చేస్తూ ఈ సవరణ చేశారు.

**27వ సవరణ చట్టం(1971):** కొన్ని కేంద్రపాలిత ప్రాంతాలకు అడ్మినిస్ట్రేషన్ అధికారులుగా ఉన్నవారికి ఆర్డినెన్స్‌లు జారీ చేసే అధికారం కల్పిస్తూ 239బి ఆర్టికల్‌ను కొత్తగా చేర్చారు.

**28వ సవరణ చట్టం(1972):** అఖిల భారత సివిల్ సర్వీసెస్‌లోని సభ్యులు సెలవులు, పెన్షన్, క్రమశిక్షణా చర్యలకు సంబంధించి అనుభవిస్తున్న ప్రత్యేక హక్కులను ఈ సవరణ ద్వారా రద్దు చేశారు.

**29వ సవరణ చట్టం(1971):** భూ సంస్కరణలకు సంబంధించి కేరళ అసెంబ్లీ అమోదించిన రెండు చట్టాలను రాజ్యాంగంలో చేర్చడానికి తొమ్మిదో షెడ్యూల్‌ను సవరించారు.

**30వ సవరణ చట్టం(1972):** 20 వేల రూపాయల వాల్యూయేషన్ టెస్ట్‌కు సంబంధించి 133వ ఆర్టికల్‌ను సవరించారు.

**31వ సవరణ చట్టం(1973):** లోక్‌సభలో సభ్యుల సంఖ్యను గరిష్టంగా ఉన్న 525ను 545కు పెంచడానికి, కేంద్రపాలిత ప్రాంతాల్లో గరిష్ట సంఖ్యను 25 నుంచి 23కు తగ్గించడానికి 31వ రాజ్యాంగ సవరణ చేశారు.

**32వ సవరణ చట్టం(1973):** ఆంధ్రప్రదేశ్‌లోని విభిన్న ప్రాంతాలకు సమాన అవకాశం కల్పించడానికిగాను 32వ సవరణ చట్టం తీసుకువచ్చారు.

**33వ సవరణ చట్టం(1974):** పార్లమెంటు సభ్యుల రాజీనామాకు సబంధించిన నియమాలను క్రమబద్ధీకరించడానికి వీలుగా 101 నుంచి 190 వరకు గల ఆర్టికల్స్‌ను సవరించడం కోసం 33వ సవరణ చట్టం తీసుకువచ్చారు.

**34వ సవరణ చట్టం:** భూసంస్కరణలకు సంబంధించి వివిధ రాష్ట్రాల శాసన సభలు అమోదించిన 20 కిపైగా భూమికౌలు, భూ సంస్కరణల చట్టాలను రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చడం కోసం 34వ సవరణ చట్టం తీసుకువచ్చారు.

**35వ సవరణ చట్టం(1974):** భారత యూనియన్‌లో సిక్కిం అసోసియేట్ రాష్ట్రంగా చేరడాన్ని ధ్రువీకరిస్తూ అదనంగా 2ఎ ఆర్టికల్‌ను చేరుస్తూ 35వ సవరణ చట్టం తీసుకువచ్చారు. ఇందుకోసం 80, 81వ ఆర్టికల్స్‌ను సవరించారు. అంతేకాకుండా సిక్కిం భారత యూనియన్‌లో అసోసియేట్ రాష్ట్రంగా చేరడానికి సంబంధించిన నియమ నిబంధనలను చేర్చడం కోసం రాజ్యాంగంలో అదనంగా 10వ షెడ్యూల్‌ను చేర్చారు.

**36వ రాజ్యాంగ సవరణ చట్టం(1975):** సిక్కింను భారత యూనియన్‌లో పూర్తి స్థాయి రాష్ట్రంగా పరిగణించడానికి దాన్ని రాజ్యాంగంలో మొదటి షెడ్యూల్‌లోకి మార్చడానికి వీలుగా 36వ సవరణ చట్టం తీసుకువచ్చారు.

**37వ రాజ్యాంగ సవరణ చట్టం(1975):** కేంద్రపాలిత ప్రాంతమైన అరుణాచల్ ప్రదేశ్‌కు శాసనసభను ఏర్పాటు చేసుకొనే అవకాశం కల్పిస్తూ 37వ రాజ్యాంగ సవరణ చట్టం తీసుకువచ్చారు.

**38వ రాజ్యాంగ సవరణ చట్టం(1975):** 123, 213, 352 ఆర్టికల్స్‌ను సవరిస్తూ ఈ చట్టం తీసుకువచ్చారు. న్యాయస్థానాలకు సంబంధించిన చట్టాలపై రాష్ట్రపతి, గవర్నర్‌లు సంతృప్తి ప్రకటించడానికి వీలుగా అవసరమైన ప్రశ్నలు లేవనెత్తే అవకాశం కల్పించడానికి 38వ రాజ్యాంగ సవరణ చట్టం తీసుకువచ్చారు.

**39వ రాజ్యాంగ సవరణ చట్టం(1975):** రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, లోక్‌సభస్పీకర్‌ల ఎన్నికలకు సంబంధించి వాటి నిర్వహణాధికారి పార్లమెంటరీ చట్టాలకు కట్టుబడి ఉండటానికి వీలుగా ఈ చట్ట సవరణ చేశారు.

**40వ రాజ్యాంగ సవరణ చట్టం(1975):** భారతదేశంలోని గనులు, ఖనిజాలు, ఇతర విలువైన పదార్థాలు, ప్రాదేశిక పరిధిలోని సముద్ర జలాల్లో సంపదలపై పూర్తి అధికారాన్ని యూనియన్‌కు కల్పించేందుకు వీలుగా ఈ చట్టాన్ని తీసుకువచ్చారు.

**41వ రాజ్యాంగ సవరణ చట్టం(1976):** 316వ ఆర్టికల్‌ను సవరించడానికి ఈ చట్టాన్ని తీసుకువచ్చారు. రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు, జాయింట్ సర్వీస్ కమీషన్లలో నియమించే సభ్యుల వయోపరిమితి 60 సంవత్సరాల నుంచి 62 సంవత్సరాలకు పెంచడం కోసం 41 రాజ్యాంగ సవరణ తీసుకువచ్చారు.

**42వ రాజ్యాంగ సవరణ చట్టం(1976):** స్వరణ్ సింగ్ కమిటి చేసిన సిఫార్సులను అమల్లోకి తీసుకువచ్చే లక్ష్యంతో ప్రధానంగా ఈ సవరణ చట్టం తీసుకువచ్చారు. భారత యూనియన్ అత్యంత ఉన్నత ఆశయాలైన సామ్యవాదం, లౌకిక వాదం, జాతి సమైక్యత వంటి అంశాలపై వివరణ ఇచ్చేందుకు ఇందులో ముఖ్యమైన సవరణలు చేర్చారు. ఆదేశిక సూత్రాలకు మరింత సమగ్రత కల్పించడానికి, దేశ సామాజిక, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా ప్రాథమిక హక్కులకు ప్రాధాన్యత కల్పించడం. పౌరుల ప్రాథమిక విధులకు సంబంధించి కొత్త చాప్టర్‌ను చేర్చారు. అదే విధంగా వ్యక్తులుగాని, సంస్థలుగాని జాతి వ్యతిరేక చర్యలకు పాల్పడితే వారితో కఠినంగా వ్యవహరించడం ఈ రాజ్యాంగ సవరణలో ఒకటి. ఇందులో న్యాయ వ్యవస్థకు సంబంధించిన సవరణలు కూడా ఉన్నాయి. ఏదైనా ఒక చట్టం రాజ్యాంగ బద్ధతను ప్రశ్నించాలన్నా, న్యాయమూర్తులు కనీస సంఖ్యలో ఉండాలి. ఏదైనా చట్టం రాజ్యాంగ పరంగా చెల్లదని ప్రకటించాలంటే కనీసం మూడింట రెండువంతుల మెజారిటీ ఉండాలని 42వ రాజ్యాంగ సవరణ చట్టం నిర్దేశిస్తోంది.

**43వరాజ్యాంగ సవరణ చట్టం(1977):**1976 లో తీసుకొచ్చిన రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం న్యాయవ్యవస్థ అధికారాలను తగ్గిస్తూ, పార్లమెంటుకు అధికారాలను పెంచుతూ తీసుకొచ్చిన అనేక మార్పులను 43వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం రద్దు చేశారు. సుప్రీం కోర్టు, హైకోర్టు అధికారాలను

తగ్గించే, పార్లమెంటుకు ప్రత్యేక అధికారాలు కల్పించే (సంఘ వ్యతిరేక శక్తులతో వ్యవహరించే ప్రత్యేక చట్టంతో సహా) 32ఎ, 131ఎ, 144ఎ, 226ఎ, 228ఎతో సహా 42వ రాజ్యాంగ సవరణా చట్టాన్ని రద్దు చేస్తూ 43వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని తీసుకువచ్చారు.

**44వ రాజ్యాంగ సవరణ చట్టం(1978):** ఈ రాజ్యాంగ సవరణ ద్వారా ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల నుంచి తొలగించారు. దానిని చట్టబద్ధహక్కుగా మార్చారు. ఆస్తి హక్కును తొలగించినప్పటికీ మైనారిటీ వర్గాలు విద్యాసంస్థలు ఏర్పాటు చేసుకోవడానికి, వాటిని నిర్వహించుకోనే హక్కుకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. సాయుధ తిరుగుబాటు సంభవించే పరిస్థితులు నెలకొన్నప్పుడు దేశంలో అత్యవసర పరిస్థితి విధించడానికి దారితీసే పరిస్థితిని పరిగణించడానికి వీలుగా 353వ ఆర్టికల్‌ను విధించారు. ఆర్టికల్స్ 21, 22 లో చెప్పిన వ్యక్తిగత స్వేచ్ఛను మరింత పటిష్టపరిచారు. ఏ కేసులో అయినా సరే ఏ వ్యక్తిని రెండు నెలలకు మించి ముందస్తు నిర్బంధంలో ఉంచడానికి వీలు లేకుండా (సరైన కారణం ఉందని సలహా మండలి నివేదిక ఇచ్చినప్పుడు మాత్రమే రెండు నెలలకు మించి నిర్బంధంలో ఉంచవచ్చు )వెసులుబాటు కల్పించారు.

**45వ రాజ్యాంగ సవరణ చట్టం(1980):** షెడ్యూల్డ్ కులాలు, తెగలకు, ఆంగ్లో ఇండియన్లకు పార్లమెంటులో, రాష్ట్రాల శాసన సభల్లో కల్పిస్తున్న రిజర్వేషన్లు మరో పదేళ్లు పొడిగిస్తూ 45వ రాజ్యాంగ సవరణ చట్టం తీసుకువచ్చారు.

**46వ రాజ్యాంగ సవరణ చట్టం(1982):** ఆర్టికల్ 269 సవరించడానికి ఈ చట్టం చేశారు. అంతరాష్ట్ర వాణిజ్యంపై వస్తువుల రవాణాపై పన్ను విధించడానికి వీలుగా ఈ సవరణ జరిగింది. ఇందుకు అనుగుణంగా అంతరాష్ట్ర వ్యాపార లావాదేవీలపై పన్ను విధించడానికి వీలుగా కేంద్ర అధికారాల జాబితాలో 92బి సెక్షన్లను కొత్తగా చేర్చారు.

**47వ రాజ్యాంగ సవరణ(1984):** భూసంస్కరణలకు సంబంధించిన చట్టాలను రాజ్యాంగంలో తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చడానికి వీలుగా ఈ సవరణ చేశారు. దీనివల్ల భూ సంస్కరణల చట్టంలోని లొసుగులను ఆధారం చేసుకొని దుర్వినియోగం చేయకుండా చట్టాలను కట్టు దిట్టంగా అమలు చేయడం సాధ్యమవుతుంది.

**48వ రాజ్యాంగ సవరణ చట్టం (1984):** పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపునకు వీలుగా రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా ఈ రాజ్యాంగ సవరణ జరిగింది. ఆర్టికల్ 356 ప్రకారం ఒక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ఏడాదికి మించి ఉండరాదు. అయితే అదే ఆర్టికల్‌లోని ఐదో నిబంధనలో పేర్కొన్న అంశాల పట్ల రాష్ట్రపతి సంతృప్తి చెందితే ఏడాదికి మించి రాష్ట్రపతి పాలన పొడిగించవచ్చు.

**49వ రాజ్యాంగ సవరణ చట్టం (1984):** రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్‌లో పేర్కొన్న అంశాలను త్రిపుర రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలకు వర్తింప చేయాల్సిందిగా ఆ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సిఫార్సు చేసింది. దానికి అనుగుణంగా 244వ ఆర్టికల్‌ను సవరించారు.

**50వ రాజ్యాంగ సవరణ చట్టం (1986):** రాజ్యాంగంలోని మూడో షెడ్యూల్లో పేర్కొన్న సాయుధ దళాల హక్కులకు సంబంధించి ఎటువంటి చట్టాన్నైనా తీసుకువచ్చే అధికారం ఆర్టికల్ 33 ప్రకారం పార్లమెంటుకు ఉంది. సాముధ దళాలు పౌరప్రాంతాల్లో విధుల నిర్వహించే సమయంలో వారి విధులు క్రమశిక్షణకు సంబంధించిన అధికారాలపై 33 వ ఆర్టికల్‌ను సవరించారు.

**51వ రాజ్యాంగ సవరణ చట్టం(1984):** మేఘాలయ, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్, మిజోరాం రాష్ట్రాల్లోని గిరిజనులకు పార్లమెంటులో రిజర్వేషన్లు కల్పించడానికి, అదే విధంగా మేఘాలయ, నాగాలాండ్ రాష్ట్రాల్లోని శాసనసభల్లోనూ వారికి రిజర్వేషన్లు కల్పించడానికి వీలుగా ఆ రాజ్యాంగంలోని రెండు ఆర్టికల్స్‌ను సవరించారు. పార్లమెంటులో రిజర్వేషన్లకు 330వ ఆర్టికల్‌ను, అసెంబ్లీలో రిజర్వేషన్లకు 332 ఆర్టికల్‌ను సవరించారు.

**52వ రాజ్యాంగ సవరణ చట్టం(1985):** 1985లో తీసుకువచ్చిన ఈ కీలక రాజ్యాంగ సవరణ చట్టం ఫిరాయింపుల నిరోధానికి సంబంధించింది. పార్లమెంటు సభ్యుడు లేదా శాసన సభ్యుడిని ఎన్నికల్లో పోటీకి నిలిపి గెలిపించిన పార్టీ అతన్ని పార్టీ నుంచి బహిష్కరించినా అతను పార్టీ ఫిరాయించినా లేదా ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎన్నికల్లో నెగ్గి ఆరునెలల కాలం తర్వాత అతను ఏదైనా పార్టీలో చేరినా సంబంధిత చట్టసభలో అతను సభ్యత్వం కోల్పోతాడు. ఈ సవరణ చట్టంలోనే రాజకీయ పార్టీల చీలికలు, విలీనాలకు సంబంధించి కూడా పలు విధి విధానాలను నిర్దేశించారు.

**53వ రాజ్యాంగ సవరణ చట్టం(1986):** మిజోరాంకు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి మిజోరాం ప్రభుత్వానికి మిజోనేషనల్ ఫ్రంట్‌తో 1986 జూన్30వ తేదీన కుదిరిన మిజోరాం అవగాహన ఒప్పందం అమలుకు సంబంధించి 53 రాజ్యాంగ సవరణ తీసుకువచ్చారు. మిజోరాంలోని మతపరమైన, సామాజిక అచారాలకు సంబంధించి పార్లమెంటులో ఎటువంటి చట్టం తీసుకురాకుండా నిరోధించడానికి వీలుగా రాజ్యాంగంలో 371 జి ఆర్టికల్‌ను చేర్చారు.

**54వ రాజ్యాంగ సవరణ చట్టం(1986):** ఈ చట్టం ద్వారా సుప్రిం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల వేతనాలు పెంచారు.

**55వ రాజ్యాంగ సవరణ చట్టం(1986):** అప్పటి వరకు కేంద్రపాలిత ప్రాంతంగా ఉన్న అరుణాచల్ ప్రదేశ్‌కు రాష్ట్రపతిపత్తి ఇవ్వడానికి కేంద్రం చేసిన ప్రతిపాదనను ఆ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా అచరణలోకి తీసుకువచ్చారు. రాజ్యాంగంలో అదనంగా 371హెచ్‌ను చేర్చారు.

**56వ రాజ్యాంగ సవరణ చట్టం(1987):** అప్పటి వరకు కేంద్రపాలిత ప్రాంతంగా ఉన్న గోవా, డామన్–డయ్యూల నుంచి గోవాను వేరుపరచి రాష్ట్రపతిపత్తి కల్పించారు. డామన్, డయ్యులను కొత్తగా కేంద్రపాలిత ప్రాంతాలుగా ప్రకటించారు.

**57వ రాజ్యాంగ సవరణ చట్టం(1987):** 1984లో తీసుకువచ్చిన 51వ రాజ్యాంగ సవరణ మేఘలయా, నాగాలాండ్, మిజోరాం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో గిరిజనులకు పార్లమెంటులో రిజర్వేషన్లు కల్పిస్తుంది. అయితే ఈ చట్టం సక్రమంగా అమలు కాలేదు. దాంతో 51వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని పూర్తిగా అమలు చేయడానికి 57వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని తీసుకువచ్చారు.

**58 వ రాజ్యాంగ సవరణ చట్టం(1987):** భారత రాజ్యాంగం హిందీ ప్రతిని అధికారికంగా ప్రకటించారు.

**59వ రాజ్యాంగ సవరణ చట్టం(1988):** ఆర్టికల్ 365ను సవరించడానికి 59వ రాజ్యంగసవరణ చట్టం తీసుకువచ్చారు. 356వ ఆర్టికల్ క్లాజు 1 ప్రకారం రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వును చేర్చడం కోసం ప్రధానంగా ఈ సవరణ జరిగింది. పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన ఏడాదికి మించి కొనసాగించడానికి అవసరమైతే మూడేళ్ల వరకు పొడిగించడానికి ఈ సవరణ ద్వారా వీలు కల్పించారు. పంజాబ్ రాష్ట్రంలో కల్లోల పరిస్థితులు నెలకొని ఉన్నందున ఈ చర్య తీసుకున్నారు.

**60వ రాజ్యంగ సవరణ చట్టం(1988):** వ్యాపారులు, వ్యాపార సంస్థలపై విధించే వృత్తిపన్ను సీలింగ్‌ను ఏడాదికి ₹ 250 నుంచి ₹ 2,500 కు పెంచడానికి వీలుగా ఆర్టికల్ 276(2)ను సవరించారు.

**61వ రాజ్యాంగ సవరణ చట్టం(1989):** ఈ సవరణ ద్వారా ఆర్టికల్ 326ను సవరించారు. తద్వారా ఓటువేసే హక్కును పొందడానికి అవసరమైన వయోపరిమితిని 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించారు.

**62వ రాజ్యాంగ సవరణ చట్టం(1989):** పార్లమెంటులో, రాష్ట్రశాసనసభల్లో షెడ్యూల్డ్ కులాలు, తెగలు, ఆంగ్లో ఇండియన్స్‌కు కొనసాగిస్తున్న రిజర్వేషన్లను మరోపదేళ్లు పొడిగించడానికి వీలుగా 334వ ఆర్టికల్‌ను సవరించారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత పై తరగతులవారికి 40 సంవత్సరాల వరకు రిజర్వేషన్లు కొనసాగించడానికి వీలు కల్పించారు. 62వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా మరో పదేళ్లు రిజర్వేషన్లు కొనసాగుతాయి.

**63వ రాజ్యాంగ సవరణ చట్టం(1989):** పంజాబ్‌లో అత్యవసర పరిస్థితి నెలకొన్నందున రాష్ట్రపతి పాలన విధించడానికి వీలుగా రాష్ట్రపతి జారీ చేసిన ప్రత్యేక ఉత్తర్వులను చేర్చడానికి చేసిన 1988 నాటి 59వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవరించడం కోసం ఈ చట్టం తీసుకొచ్చారు. ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన కాలపరిమితికి సంబంధించి కూడా ఇందులో పేర్కొన్నారు. రాష్ట్రంలో పరిస్థితులు చక్కబడినందున అక్కడ అత్యవసర పరిస్థితి, రాష్ట్రపతి పాలన కొనసాగించాల్సిన అవసరం లేదని అందువల్ల 59వ సవరణ చట్టంతో అవసరం లేదని ప్రభుత్వం భావించింది. దానికనుగుణంగా 356వ ఆర్టికల్‌ను రద్దు పరుస్తూ చట్టాన్ని తెచ్చారు.

**64వ రాజ్యాంగ సవరణ చట్టం(1990):** రాజ్యాంగంలోని 356వ ఆర్టికల్ 1వ క్లాజ్ కింద 1887మే 11వ తేదీన పంజాబ్ రాష్ట్రానికి సంబంధించి జారీ చేసిన రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగా 356 ఆర్టికల్‌లోని

4,5 క్లాజులను సవరించారు. దీని ద్వారా ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన మూడున్నర సంవత్సరాల వరకు పొడిగించడానికి వీలు కలిగింది.

**65వ రాజ్యాంగ సవరణ చట్టం(1990):** దేశంలోని షెడ్యూల్డ్ కులాలు, తెగల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన పథకాలు, కార్యక్రమాలు, చట్టాలు పనిచేస్తున్న తీరును ఎప్పటికప్పుడు అధ్యయనం చేసి వాటి నివేదికలను రాష్ట్రపతికి సమర్పించడానికిగాను ఒక ప్రత్యేకాధికారిని నియమించడానికి ఆర్టికల్ 338 అవకాశం కల్పిస్తుంది.

**66వ రాజ్యాంగ సవరణ(1990):** భూసంస్కరణలు వ్యవసాయ భూములు కమతాల పరిమితికి సంబంధించి దేశంలోని వివిధ రాష్ట్రాలు తీసుకువచ్చిన 55 చట్టాలకు రాజ్యాంగ పరమైన రక్షణ కల్పించడానికి ఈ సవరణ తీసుకువచ్చారు. ఈ చట్టాలను కోర్టులో సవాల్ చేయడానికి వీలు లేకుండా 9వ షెడ్యూల్‌లో చేర్చి రక్షణ కల్పించారు. ఆంధ్రప్రదేశ్, బీహార్, కర్ణాటక, గుజరాత్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, హిమాచల్ ప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్, పశ్చిమబెంగాల్ కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరీలకు ఈ చట్టాలను తీసుకువచ్చారు.

**67వ రాజ్యాంగ సవరణ చట్టం(1990):** పంజాబ్ రాష్ట్రానికి సంబంధించి 1987మే11వ తేదీన జారీ చేసిన మూడేళ్ల రాష్ట్రపతి పాలన ఉత్తర్వులను 1990లో 64వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా మరో ఆరు నెలలు పొడిగించారు. తాజాగా ఆర్టికల్ 356లోని 4వ క్లాజ్‌ను సవరిస్తూ రాష్ట్రపతి పాలనా కాలన్ని మొత్తంగా నాలుగేళ్లుగా పొడిగిస్తూ చట్టం తెచ్చారు.

**68వ రాజ్యాంగ సవరణ చట్టం(1991):** పంజాబ్ రాష్ట్రపతి పాలన విధింపునకు సంబంధించి 1987 మే 11వ తేదీన జారీ అయిన ఉత్తర్వులను మూడేళ్ల నుంచి మూడున్నర సంవత్సరాలు, తర్వాత నాలుగు సంవత్సరాలకు పొడిగిస్తూ 64, 47 రాజ్యాంగ సవరణ చట్టాలను తీసుకొచ్చారు. 68వ సవరణ చట్టం ద్వారా అక్కడి రాష్ట్రపతి పాలనను అంటే మరో ఏడాది వరకు అంటే మొత్తం కాలపరిమితిని ఐదేళ్లకు పొడిగిస్తూ 356వ ఆర్టికల్‌లోని 4వ క్లాజ్‌ను సవరించారు.

**69వ రాజ్యాంగ సవరణ చట్టం(1991):** ఢిల్లీ పాలనా యంత్రాగానికి సంబంధించిన వివిధ అంశాల పరిశీలించడానికి 1987 డిసెంబర్ 24న కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీని ప్రకటించింది.

**70వ రాజ్యాంగ సవరణ చట్టం(1992):** 1991లో తీసుకొచ్చిన గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ కేపిటల్ టెరిటరీ బిల్–1991 (74వసవరణను) పరిగణలోకి తీసుకుంటూ కేంద్రపాలిత ప్రాంతాల శాసన సభల్లోని సభ్యులు కూడా రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనడానికి వీలు కల్పించడానికి పార్లమెంటు ఉభయ సభలు అమోదం తెలిపాయి. రాజ్యాంగంలోని 54వ ఆర్టికల్ ద్వారా ఈ అవకాశం కలిగింది.

**71వ సవరణ చట్టం(1992):** రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో కొంకణి, మణిపురి, నేపాలీ భాషలను చేరుస్తూ 71వ సవరణ చట్టం తీసుకొచ్చారు.

**72వ రాజ్యాంగ సవరణ చట్టం(1992):** త్రిపుర రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం త్రిపుర నేషనల్ వాలంటీర్స్ సంస్థతో 1988 ఆగస్టు 12న ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ అవగాహనను రాజ్యాంగంలో చేర్చేందుకు ఆర్టికల్ 332లో 3బి క్లాజును అదనంగా చేర్చారు.

**73వ రాజ్యాంగ సవరణ చట్టం (1993):** దేశంలోని గ్రామపంచాయతీ పాలనకు సంబంధించి అనేక అంశాలు చేరుస్తూ రాజ్యాంగంలో ప్రత్యేకంగా 9వ భాగాన్ని కలిపారు. ఒక గ్రామం లేదా పలు గ్రామాలు కలిగిన పంచాయతీ, స్థానిక సంస్థల్లోని అన్ని అంచెలకు ప్రత్యక్ష ఎన్నికలు జరపాలి. పంచాయతీలలోని అన్ని స్థానాలకు ప్రత్యక్ష ఎన్నికలే జరపాలి. ఎస్సీ, ఎస్టీలకు అన్ని స్థాయిల్లోనూ వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి. అదే విధంగా మహిళలకు మూడో వంతు తగ్గకుండా అన్నిస్థాయిల్లోని పంచాయతీల్లో రిజర్వేషన్లు కల్పించాలి. పంచాయతీలకు క్రమం తప్పకుండా ప్రతి ఐదేళ్లకోసారి ఎన్నికలు జరిపి తీరాలి. ఏ పంచాయతీ అయినా పాలక వర్గం గడువు తీరిన ఆరునెలల్లోగా ఎన్నికలు జరగాలి.

**74వ రాజ్యాంగ సవరణ చట్టం(1993):** మున్సిపాలిటీలకు సంబంధించిన వివిధ అంశాలను చేరుస్తూ రాజ్యాంగానికి అదనంగా '9-ఎ' భాగాన్ని కలిపారు. దేశంలో మూడు రకాల మున్సిపాలిటీలను అందులో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి పట్టణ ప్రాంతంగా రూపాంతరం చెందుతున్న వాటిని నగర పంచాయతీలుగా, చిన్న పట్టణ ప్రాంతంగా రూపాంతరం చెందుతున్న వాటిని మున్సిపాలిటీలుగా పేర్కొంటూ వాటికి మున్సిపల్ కౌన్సిల్లు, పెద్ద పట్టణ ప్రాంతాలకు మున్సిపల్ కార్పొరేషన్లు ఏర్పాటు చేయడానికి వీలుగా ఈ సవరణ చట్టం తెచ్చారు.

**75వ రాజ్యాంగ సవరణ చట్టం (1994):** ఇంటి కిరాయిదారులకు, అద్దెకు ఉండే వారికి మధ్య తలెత్తే వివాదాలను సత్వరం పరిష్కరించడానికి వీలుగా రాష్ట్రస్థాయిలో రెంట్ ట్రిబ్యునల్స్ ఏర్పాటుగాను ఆర్టికల్ 323బి ని సవరించారు. దీనివల్ల వివిధ స్థాయిల్లో కోర్టుల చుట్టూ తిరిగే బాధ తప్పుతుంది. ఈ ట్రిబ్యునల్ తీర్పుపై 136వ ఆర్టికల్ ప్రకారం అవసరమైతే సుప్రీం కోర్టులో అప్పీల్ చేయవచ్చు.

**76వ సవరణ చట్టం ప్రకారం (1994):** తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం 1994లో న్యాయసమీక్ష నిమిత్తం చేసిన 45వ చట్టం రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ పరిధిలోకి వస్తుంది. అందువల్ల ఆ చట్టానికి రాజ్యాంగ పరమైన రక్షణ కల్పించడం కోసం 76వ సవరణ చట్టం తీసుకువచ్చారు.

**77వ సవరణ చట్టం(1995):** షెడ్యూల్డ్ కులాలు, తెగలకు ప్రమోషన్లు, రిజర్వేషన్లు కల్పించడానికి వీలుగా ఆర్టికల్ 16ను సవరించి అందులో కొత్తగా 4ఎ క్లాజును చేర్చారు.

**78వ సవరణ చట్టం(1995):** తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చిన చట్టాలకు కల్పించిన రక్షణలకు ఆర్టికల్ 31బి దృవీకరిస్తుంది. మూడో భాగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కులను ఉల్లగించకుండా అది కాపాడుతుంది. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చిన, సవరించిన అనేక చట్టాలు, కొన్ని ప్రిన్సిపల్ చట్టాలను ఎవరూ సవాల్ చేయకుండా 78వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రక్షణ కల్పించారు.

**79వ రాజ్యాంగ సవరణ చట్టం(1999):** పార్లమెంటు శాసనసభల్లో షెడ్యూల్డ్ కులాలు, తెగలకు, ఆంగ్లో ఇండియన్లకు కల్పించిన రిజర్వేషన్లకు ఆర్టికల్ 334 హామీ ఇస్తుంది. ఈ రిజర్వేషన్లను 2000 సంవత్సరం జనవరి నుంచి స్తంభింపజేస్తూ 79వ రాజ్యాంగ సవరణ చట్టం తీసుకు వచ్చారు.

**80వ రాజ్యాంగ సవరణ చట్టం(2000):** పదో ఆర్థిక సంఘం సిఫార్సుల ఆధారంగా 80వ రాజ్యాంగ సవరణ చట్టం తీసుకువచ్చారు. ఈ నూతన పథకం కింద కేంద్రం రాష్ట్రాల నడుమ నిధుల పంపిణీ జరుగుతుంది. కేంద్రం వసూలు చేసే ఎక్సైజ్, కస్టమ్స్ సుంకాల నుంచి 26 శాతం ఆదాయం రాష్ట్రాలకు బదలాయిస్తారు. ఆయా రాష్ట్రాల నుంచి పన్నుల రూపేణా వచ్చే ఆదాయంతో నిమిత్తం లేకుండానే ఈ కేటాయింపులు జరుగుతాయి.

**81వ రాజ్యాంగ సవరణ చట్టం(2000):** ఒక సవంత్సరంలో షెడ్యూల్డ్ కులాలు, తెగలకు రిజర్వు చేసిన ఉద్యోగాలు భర్తీ కాకుండా మిగిలిపోతే ఆ తర్వాత సంవత్సరం ప్రత్యేకంగా భర్తీ చేయవచ్చు. అయితే ఆసంవత్సరం ప్రకటించిన మొత్తం ఉద్యోగాల్లో రిజర్వు పోస్టులు 50 శాతానికి మించరాదు.

**82వరాజ్యాంగ సవరణ చట్టం(2000):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన విధులు నిర్వహించే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగాల నియమకాల్లో, ప్రమోషన్ల విషయంలో 33వ ఆర్టికల్‌లో పేర్కొన్న విధంగా గాకుండా ప్రత్యేకంగా ఎటువంటి సడలింపులు, అర్హత మార్కులు తగ్గించకుండా ఈ సవరణ చట్టం నిరోధిస్తుంది. ఇందువల్ల విధుల నిర్వాహణలో ప్రమాణాలు పడిపోకుండా ఉంటాయనే ఉద్దేశంతో ఈ సవరణ చట్టం తీసుకువచ్చారు.

**83వ రాజ్యాంగ సవరణ చట్టం (2000):** 243వ ఆర్టికల్‌ను సవరిస్తూ ఈ చట్టం తీసుకువచ్చారు. అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రం మొత్తం గిరిజనులతో నిండి ఉన్నందున ఈ రాష్ట్రంలోని పంచాయతీలలో షెడ్యూల్డ్ కులాలలకు రిజర్వేషన్లు కల్పించనవసరం లేకుండా ఈ సవరణ చేశారు.

**84వ సవరణ చట్టం(2001):** 82, 170(3) ఆర్టికల్స్‌ను సవరించడానికి ఈ చట్టం తెచ్చారు. 1991 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రాల్లో నియోజక వర్గాల సంఖ్య పెరగకుండా వాటిని జనాభా అసమతుల్యతను సరిదిద్దే విధంగా 1991 జనాభా లెక్కల ఆధారంగా లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో షెడ్యూల్డ్ కులాల, తెగల స్థానాలను పునర్వ్యవస్థీకరిస్తారు.

**85 రాజ్యాంగ సవరణ చట్టం(2001):** ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ప్రమోషన్ల రిజర్వేషన్లలో సీనియారిటీ ప్రాతిపదికను అమలు చేయడానికి 16(4ఎ ఆర్టికల్) వీలు కల్పిస్తుంది.

**86వ సవరణ చట్టం(2001):** విద్యా హక్కుకు సంబంధించి 21ఎ ఆర్టికల్‌ను రాజ్యాంగంలో కొత్తగా చేర్చారు. 6–14 సంవత్సరాల వయస్సు గల బాల బాలికలందరికి నిర్బంధంగా ఉచిత విద్యను అందించడం ప్రభుత్వ బాధ్యత. ఈ విషయంలో ప్రభుత్వాలు విధిగా తమ బాధ్యతలు నెరవేర్చాలి. ఆర్టికల్ 45కు ప్రత్యామ్నాయ ఆర్టికల్‌ను చేర్చారు. ఆరు సంవత్సరాలలోపు వయస్సుగల బాల

బాలికలందరికీ ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత. ఆరేళ్ల పూర్తయ్యే వరకు బాల బాలికల విద్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలి. ఆర్టికల్ 51ఎను సవరించారు. అందులో కొత్తగా 'జె' క్లాజ్ చేర్చారు. తల్లితండ్రులుగాని, సంరక్షకులుగాని 6 నుంచి 14 సంవత్సరాల్లోపు పిల్లలకు తప్పని సరిగా విద్యా బుద్ధులు నేర్పించాలి.

**88వ రాజ్యాంగ సవరణ చట్టం(2003):** కేంద్రం విధించి వసూలు చేసే సేవా పన్నుకు సంబంధించి అధికరణం 268ఎను చేర్చడానికి ఈ సవరణను చేశారు.

**89వ రాజ్యాంగ సవరణ చట్టం(2003):** ఎస్టీలకు ప్రత్యేక జాతీయ కమీషన్ ఏర్పాటు చేయడానికి ఈ సరవణ చేశారు.

**90వ సవరణ చట్టం(2003):** అసోం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కోసం బోడోలాండ్ టెరిటోరియల్ ఏరియా డిస్ట్రిక్ట్(బిటిఎడి) లోని నియోజకవర్గాలలో ఎస్టీ, ఎస్సీ వర్గాల ప్రాతినిధ్యం కోసం ఈ సవరణ చేశారు.

**91వ సవరణ చట్టం(2003):** కేంద్ర పార్లమెంటు రాష్ట్ర శాసనసభల్లోని మొత్తం సభ్యులలో 15 శాతం కంటే మంత్రులు సంఖ్య అధికంగా ఉండరాదని ఈ చట్టం చెబుతోంది.

**92వరాజ్యాంగ సవరణ చట్టం(2003):** గుర్తించిన భాషలకు సంబంధించి 8వ షెడ్యూల్‌లో డోగ్రీ, మైథిలీ, బోడో, సంతలి భాషలను చేర్చడానికి ఈ సవరణ చట్టాన్ని చేశారు.

**93వ రాజ్యాంగ సవరణ చట్టం (2006):** సామాజిక పరంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులకు విద్యా సంస్థల్లో ప్రవేశం కోసం ప్రత్యేక వెసులుబాటు కల్పించడం

**94 వ రాజ్యాంగ సవరణ చట్టం (2006):** ప్రకరణ 164 (1) సవరణ షెడ్యూల్డ్ తెగల సంక్షేమానికి ప్రత్యేక శాఖ ఉండాలనే మినహాయింపు. బీహార్ రాష్ట్రానికి మినహాయించారు. ప్రస్తుతం ఈ షరతు మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా, రాష్ట్రాలకు మాత్రమే వర్తిస్తుంది.

**95వ రాజ్యాంగ సవరణ చట్టం (2009):** చట్ట సభల్లో ఎస్.సీ., ఎస్.టీ.లకు రిజర్వేషన్లు మరో 10 సంవత్సరాలు పొడిగించారు. ఆంగ్లో ఇండియన్లను నామినేట్ చేయడాన్ని కూడా మరో 10 సంవత్సరాలు పొడిగించారు.

**96వ సవరణ చట్టం (2008):** 2001 జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభ, శాసనసభ నియోజకవర్గాల పునర్విభజన.

**97వ సవరణ బిల్లు:** కేంద్ర, రాష్ట్ర మంత్రి మండలి సంఖ్యకు సంబంధించినది. ప్రస్తుతం ఈ అంశం 91వ రాజ్యాంగ సవరణలోకి బదలాయించారు.

SAKSHI

**98వ రాజ్యాంగ సవరణ చట్టం (2007):** జాతీయ జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు

**99వ రాజ్యాంగ సవరణ చట్టం (2007):** బోడోలాండ్ టెరిటోరియల్ కౌన్సిల్ యథాప్రకారం కొనసాగింపు.

**101వ రాజ్యాంగ సవరణ బిల్లు :** ప్రజా పంపిణీ ద్వారా పంపిణీ చేసే పంచదార మొదలైన నిత్యావసర వస్తువులు కోర్టుల పరిధి నుంచి తొలగించడం. 9వ షెడ్యూల్‌కు సవరణ.

**102వ సవరణ బిల్లు:** ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించి పార్లమెంటు చట్టాలు చేసే అధికారం. ప్రకరణ 371-జె చేర్పు.

**103 వ రాజ్యాంగ సవరణ బిల్లు:** జైనులకు మైనారిటీ ప్రతిపత్తి కల్పించటానికి సంబంధించిన అంశం

**104వ రాజ్యాంగ సవరణ బిల్లు:** భారతదేశంలోని ఉన్నత సాంకేతిక విద్యాసంస్థల్లో ఇతర వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పిస్తున్న బిల్లు ఇది.

**105 వ రాజ్యాంగ సవరణ బిల్లు:** ఈ బిల్లులోని అంశాలు 94వ సరణలోకి మార్చారు

**106వ రాజ్యాంగ సవరణ బిల్లు :** సహకార సంఘాలకు సంబంధించి రాజ్యాంగ బద్ధత కల్పించడం

**108వ రాజ్యాంగ సవరణ చట్టం (2010) :** లోక్ సభ, రాష్ట్ర విధాన సభల్లో మహిళలకు మూడింట ఒక వంతు స్థానాలు రిజర్వ్ చేయడం కోసం ప్రతిపాదించిన బిల్లు.

**109వ రాజ్యాంగ సవరణ చట్టం (2009):** ఆంగ్లో ఇండియన్స్‌ను నామినేట్ చేసే పద్ధతి మరో 10 సంవత్సరాలు పొడిగింపు.

**110 వ రాజ్యాంగ సవరణ బిల్లు (2009):** ఆర్టికల్ 243D ప్రకారం ప్రస్తుతం పంచాయతీ ఎన్నికల్లో 1/3 వంతు సీట్లను మహిళలకు కేటాయించారు. మహిళలకు 1/2 వంతు సీట్లను కేటాయించేలా పై అధికరణకు సవరణ చేయాలని ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ప్రస్తుతం ఇది పెండింగ్‌లో ఉంది.

**111 వ రాజ్యాంగ సవరణ చట్టం (2010):** సహకార సంఘాల స్వచ్ఛంద ఏర్పాటు, స్వయం ప్రతిపత్తి, ప్రజాస్వామ్య నియంత్రణ, వృత్తిపరమైన నిర్వహణకు అవకాశం కల్పిస్తూ రాజ్యాంగం నాల్గవ భాగంలోని నిర్దేశిక నియమాలకు 43 అనే ప్రకరణ చేర్చడం.

**112వ రాజ్యాంగ సవరణ బిల్లు(2009):** మున్సిపాలిటీల్లో మహిళలకు 50 శాతం సీట్లను కేటాయించాలని ప్రతిపాదనతో 112వ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు.

**113వరాజ్యాంగ సవరణ చట్టం:(2010)** 8వ షెడ్యూల్‌లో పేర్కొన్న 'ఒరియా' భాష పదాన్ని 'ఒడియా' గా మార్చాలని ఒరిస్సా ప్రభుత్వం 2008లో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఈ బిల్లు



SAKSHI

2010లో రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం బిల్లు ఉభయసభలచేత ఆమోదించబడి చట్టరూపం దాల్చింది. దీంతో ప్రస్తుతం ఒరియాను 'ఒడియా' గా, ఒరిస్సాను, 'ఒడిషా' గా పిలుస్తున్నారు.

**114వ రాజ్యాంగ సవరణ బిల్లు:** హైకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాల నుంచి 65కు పెంచే ప్రతిపాదన.

**115వ రాజ్యాంగ సవరణ బిల్లు:** వస్తువులు, సేవల పన్ను(Goods and Service sTax)ను ప్రవేశపెట్టాలనే ప్రతిపాదన బిల్లు

**117వ రాజ్యాంగ సవరణ బిల్లు:** ఎస్సీ, ఎస్టీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కోసం ప్రతిపాదించిన బిల్లు. ఇది ఆమోదించబడలేదు. పెండింగ్‌లో ఉంది.

**118వ రాజ్యాంగ సవరణ బిల్లు :** కర్ణాటకలోని హైదరాబాద్ – కర్ణాటక ప్రాంతానికి ప్రత్యేక సదుపాయాలను కల్పించాలనే ప్రతిపాదనతో లోకసభలో ప్రవేశపెట్టారు. దీని ద్వారా 317J అనే కొత్త ఆర్టికల్‌ను చేర్చనున్నారు. కర్ణాటకలోని గుల్బర్గా, బీదర్, రాయచూర్, కొప్పల్, యాద్గిర్, బళ్లారి జిల్లాలు హైదరాబాద్–కర్ణాటక ప్రాంతం కిందికి వస్తాయి. ఈ బిల్లు పెండింగ్‌లో ఉంది.

SAKSHI